# BBC LEARNING ENGLISH
# Essential English Conversation
## ఆహారం : రెస్టారెంట్ వద్ద

*This is not a word-for-word transcript*

**కల్యాణి**

హలో! బాగున్నారా? Essential English Conversation లకి స్వాగతం! ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి తప్పనిసరి ఐన విషయాలని మీరిక్కడ నేర్చుకుంటారు. నా పేరు కల్యాణి. ఏదన్నా రెస్టారెంట్ లో ఆహారం ఎలా అడిగి తెప్పించుకోవాలో ఇప్పుడు నేర్చుకుందురు గాని.

**Phil**
*How can I help you?*

**Sian**
*Hi, can I have the meat stew? And some water to drink.*

**Phil**
*Yes, of course.*

కాస్త కష్టంగా ఉందా … మరేం పర్లేదు, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి చూద్దాం ఉండండి … మొట్టమొదటా …

Sian (the customer) - తనకి ఏం కావాలో కనుక్కోడం కోసం, Phil (the waiter) 'How can I help you?' అని అడిగాడు. సాధారణంగా – shopల్లోనూ, restaurantలలోనూ, ఇంకా marketలోనూ – మీకేం కావాలో చెప్పమని – ఇలాగే అడుగుతారు. విని మీరూ అనండి.

*How can I help you?*

**కల్యాణి**

అప్పుడు customer మాంసం 'meat' **జావ** 'stew' **కావాలని చెప్పింది**. తనకు కావలసినది తెచ్చివ్వగలవా అని అడిగేందుకు - 'can I have' అనే మాట కలిపి చెప్పింది. విని మీరూ అనండి.

*Hi, can I have the meat stew?*


© British Broadcasting Corporation 2018

కల్యాణి

మీరు కోడి మాంసం 'chicken' గానీ, గొర్రె మాంసం 'lamb' గానీ కావాలనుకుంటే ఇలా అడగొచ్చు.

*Hi, can I have the chicken?*

*Hi, can I have the lamb?*

కల్యాణి

మీకు 'vegetables' కూరగాయలు ,'potatoes' ఆలుగడ్డలు కాని కావాలంటే ఇలా అడగొచ్చు.

*Hi, can I have the vegetables?*

*Hi, can I have the potatoes?*

**కల్యాణి**

తర్వాత customer **తాగడానికి** 'to drink' మంచినీళ్ళు 'water' కావాలని అడిగింది.

And some water to drink?

**కల్యాణి**

మీరు 'juice'లేదా 'soda' **కావాలని కూడా అడగొచ్చు.**

*And some juice to drink?*

*And some soda to drink?*

**కల్యాణి**

అప్పుడు waiter అలాగేనండీ, తప్పకుండా. 'Yes, of course' **అన్నాడు**. విని మీరూ అనండి.
*Yes, of course.*

**కల్యాణి**

బాగుంది – ఇదిగో ఇక్కడ వీళ్లు కూడా రెస్టారెంట్ లో ఆహారం అడిగి తెప్పించుకుంటున్నారు. వినీ, మీరెలా అన్నారో గుర్తు చేసుకోండి.

Stephanie ఉడికించిన కూరగాయలు 'vegetable' stew తో పాటు 'juice' **తీసుకుంటోంది.**


© British Broadcasting Corporation 2018

*How can I help you?*
*Hi, can I have the vegetable stew? And some juice to drink?*
*Yes, of course*

Chris చేపలు'fish' తోపాటు 'soda' తీసుకుంటున్నాడు.

*How can I help you?*
*Hi, can I have the fish? And some soda to drink?*
*Yes, of course*

**కల్యాణి**

మళ్లీ చేసి చూద్దామా? ఇప్పుడు ఈ ఇంగ్లీష్ వాక్యాల్ని విని మీరూ అనండి.

*How can I help you?*

*Hi, can I have the meat stew?*

*And some water to drink?*

*Yes, of course.*

**కల్యాణి**

సరే, ఈ ఇంగ్లీష్‌ని మీరెంత బాగా గుర్తు పెట్టుకున్నారో చూద్దాం! ఏదీ, ఈ తెలుగు వాక్యాల్ని ఇంగ్లీష్‌లో అనండి.

*మీకేం కావాలి?*
*How can I help you?*

*నాకు ఉడికించిన మాంసం తెచ్చిపెట్టగలవా?*

*Can I have the meat stew?*

*దానితో పాటూ తాగేందుకు మంచినీళ్లు కూడా.*

*And some water to drink?*

అలాగేనండీ, తప్పకుండా.

*Yes, of course.*


© British Broadcasting Corporation 2018

**కల్యాణి**

Fantastic – ఇంగ్లీష్‌లో ఆహారం ఎలా అడిగి తెప్పించుకోవాలో ఇప్పుడు ఇప్పుడు మీకు తెలిసింది కదా. మరి Phil ప్రశ్నకు జవాబివ్వండి.

*How can I help you?*

*Yes, of course*

**కల్యాణి**

గొప్పది, ఇప్పుడు మీ సంభాషణను తనిఖీ చేయడానికి మొత్తం సంభాషణను వినండి.

**Phil**
How can I help you?

**Sian**
Hi, can I have the meat stew? And some water to drink.

**Phil**
Yes, of course.

**కల్యాణి**

Well done! భలే చక్కగా చేశారే. ఇప్పుడు రెస్టారెంట్ లో ఆహారం అడిగి తెప్పించుకోగలరు కదా. ఇక మీ మిత్రులతో కలిసి ఇంగ్లీష్‌లో అభ్యాసం చేస్తూ ఉండండి. మరిన్ని విషయాల్ని తెలుసుకోడానికి Essential English Conversation లలో మమ్మల్ని మళ్లీ కలవండి. Bye!


© British Broadcasting Corporation 2018